



అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 03 - 01 - 2024

# సూపర్ సిక్స్ అమలుకు కాబినెట్ ఓకే

- ఏపీ కేబినెట్..కీలక అంశాలపై ఆమోద ముద్ర
- ఎన్ని బకాయిలు అని పవన్ ఆరా!
- లక్షా 30వేల కోట్ల బకాయిలు



రవకొండ, జనవరి 2 (అనంత ప్రభ)
ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 14 కీలక అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సూపర్ సిక్స్ అమలుకు ఓకే చెప్పింది. ఎన్ని బకాయిలు ఉన్నాయంటూఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆరాతీయగా లక్షా 30 వేల కోట్లు అంటూ పయ్యావుల కేశవ్ జవాబు ఇచ్చారు. ఎన్ని ఉన్నా హామీలు అమలు చేసి తీరు తామంటూ వారు తెలిపారు.

◆ ఏపీ రాజధాని అమరావతిలో రూ.2733 కోట్ల పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

◆ అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.

◆ అలాగే భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

◆ తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు పెంపు ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పింది.

◆ పిఠాపురం ఏరియా డెవలెప్మెంట్ అథారిటీలో 19 నూతన పోస్టులకు అనుమతి మంజూరు చేస్తూ మంత్రి మండలిలో ఆమోదం తెలిపారు.

◆ గుంటూరు జిల్లా, పత్తిపాడు మండలం, నదింపాలెం గ్రామంలో ఆరున్నర ఎకరాలు స్థలాన్ని 100 బెడ్ల ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణానికి ఇస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితో పాటు ఎజెండా పూర్తయ్యాక పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు.

◆ ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు సంబంధించి 2,63,411 మందికి ఉద్యోగాలు కల్పించే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చించారు.

◆ నెల్లూరు జిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు ఏపీ మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

◆ రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడింది.

సూపర్ సిక్స్ పథకాలకు ఏపీ కేబినెట్ పచ్చ జెండా ఊపింది.

◆ వచ్చే విద్యాసంవత్సరంలోపు తల్లికి వందనం అమలు చేయాలి అని ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేసింది. మంత్రివర్గ సమావేశం ముగిశాక తాజా రాజకీయ పరిణామాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించారు.

◆ పాఠశాలలు పునప్రారంభం లోపు తల్లికి వందనం అమలు చేయాలని సీఎం ఆదేశించారు.

◆ అలాగే పాఠశాలల పునప్రారంభం లోపు మెగా డీఎస్సీ అమలు చేయాలని స్పష్టం చేశారు.

◆ రైతులకు కేంద్రం నిధులు మంజూరు చేసిన వెంటనే రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ అమల్లోకి తీసుకురావాలన్నారు.

◆ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెవిన్యూ, ఆర్థిక, మున్సిపల్, శాఖల మంత్రులతో కమిటీ ఏర్పాటు చేస్తూ ఏబీ కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.

## ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్యాలయ సిబ్బంది



అనంతపురం, జనవరి 2 (అనంత ప్రభ)
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో నూతన సంవత్సరము 20 25 ప్రారంభం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో పని చేసే కార్యాలయ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ గారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసేటువంటి డాక్టర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్, స్టాఫ్ నర్స్ లు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఆశాలు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల్ని ఈ కొత్త సంవత్సరంలో మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు వైద్యపరంగా ఆపదలో ఉన్న సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందించడం మన విధిగా భావించాలని అంతేకాక ప్రభుత్వం ఆకాంక్షల మేరకు వైద్య సేవలను అందించడం మన బాధ్యతగా భావించాలన్నారు

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యుగంధర్, డాక్టర్ అనుపమ జేమ్స్, డాక్టర్ నారాయణ స్వామి డాక్టర్ రవిశంకర్,మలేరియా అధికారి ఓబులు, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ఎస్ ఓ మహమ్మద్ రఫీ,డెమో విభాగం త్యాగరాజు, గంగాధర్ కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది విజయ భాస్కర్ రెడ్డి, సురేష్,కమలాకర్ రాజు, ఎన్ హెచ్ ఎం కిషోర్ పీఎంఓ నాగన్న, ఎన్జీవో నాయకులు మాధవ, చంద్రమోహన్,, జమీల,ల్యాబ్ టెక్నీషియా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్, వేణు,సిహెచ్ఓస్ అసోసియేషన్ మోహన్ బాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ లకు, ప్రధానో పాధ్యా యులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం



కూడేరు, జనవరి 2 (అనంత ప్రభ)
కూడేరు మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల యాజమాన్య కమిటీ,ఉపాధ్యాయులు సమావేశం కూడేరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ గౌస్, మాట్లాడుతూ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో పాఠశాల యాజమాన్య కమిటీలదే ప్రముఖమైన పాత్ర అని తెలిపారు, వారు ఎంతో బాధ్యతగా బడి బయట ఉన్న పిల్లలను ఎప్పటికప్పుడు వారి తల్లిదండ్రులతో మాట్లాడి బడిబాట పట్టేలా చూడాలని అన్నారు, అదేవిధంగా మధ్యాహ్నం భోజనం నిర్వహణలో అప్పుడప్పుడు స్కూల్ కమిటీ ఛైర్మన్ లు తనిఖీలు చేస్తూ మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించాలని అన్నారు, మరొక అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి2 సాయి కృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో ఎన్నుకోబడిన పాఠశాల కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులు పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలనిఅన్నారు, పాఠశాల మధ్యాహ్నం భోజనం, మరుగుదొడ్లు, నిర్వహణ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలనితెలిపారు, తదనంతరం శిక్షణలో భాగంగా రిసోర్స్ పర్సన్ లో రాఘవేంద్ర, రమణ ప్రసాద్, ఆనంద్ నాయక్, కరదీపికను అనుసరించి పలు అంశాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నుకోబడిన కమిటీ చైర్మన్ లకు మరుగుదొడ్ల నిర్వహణ కొరకు ఆన్లైన్ నమోదు వారంలో రెండు సార్లు తప్పనిసరిగా చేయాలని తెలిపారు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలప్రధానోపాధ్యాయులు, కమిటీ చైర్మన్లు ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, శ్రీదేవి, గాయత్రి, వెంకట్రావు, శంకర్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వెంకటరమణ, శివ, ఆదిలక్ష్మీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## కానరాని డ్రైడే ఫ్రైడే, రోడ్లపై మురికి నీరు..



సత్య సాయి జిల్లా, జనవరి 2 (అనంత ప్రభ)
కొత్తచెరువు మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, నిర్మాణాలు పూర్తి కాక సగంలో ఆగిపోవడంతో రోడ్లపై మురికి నీరు ఉప్పొంగిపొర్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో వేణుగోపాల్ స్వామి కాలనీ వీధుల్లో మట్టి రోడ్లు కావడంతో నివాసాల ముందు డ్రైనేజీ సౌకర్యం లేక మురుగునీరు రోడ్లపై పారుతోందని స్థానికులు వాపోతున్నారు. కాలనీ మధ్యలోనే నీళ్లు పేరుకుపోయి ఎక్కడికక్కడ మురికినీటి గుంతల్లా మారాయని వీటివల్ల దోమలు వృద్ధి చెంది, దుర్గంధంతో గ్రామాల్లో జ్వరాల బారిన పడుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యశాఖ అధికారులు , పరిసరాల పరిశుభ్రత పరిశీలించక పోవడంతో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే విషయాన్ని ముందస్తుగా గుర్తించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే విష జ్వరాలు, డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, అనునిత్యం ఎవరో ఒకరు వ్యాధుల బారిన పడి ఉంటామని కాలనీవాసులు గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ఎవరైనా మృత్యువాత పడితే తప్ప ఆరోగ్య శాఖ అధికారులు ఆ మురికి నీటిపై లార్వా నివారణ మందులు చల్లుతారే తప్ప గుంతలను పూర్తిగా మూసి వేయించే పరిష్కారం ఏ ఒక్క అధికారి, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ఫలితం లేకపోయింది అన్నారు. పత్రికలలో కథనాలు ప్రచురించినప్పుడు మాత్రం వైద్య చికిత్సలు అందిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయితీ అధికారులు, వైద్య శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అపరిశుభ్రమైన నీరు రోడ్లపై పారకుండా శాశ్వతమైన పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రస్తాపై అడ్డుగా ఉంచిన ఎద్దుల బండిని తొలగించాలని ఎంపీడీవోకు ఫిర్యాదు



యాడికి, జనవరి 2 (అనంత ప్రభ)
యాడికి మండల పరిధిలోని తూట్రాలపల్లి గ్రామంలో రస్తాకు అడ్డుగా ఉంచిన ఎద్దులబండిని తొలగించాలని అదే గ్రామానికి చెందిన వెంకటనాగిరెడ్డి గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో వీర్రాజుకు వినతి పత్రం అందజేశారు. వెంకట నాగిరెడ్డి మాట్లాడుతూ మా ఇంటి ఎదురుగా ఉన్న ఆదిరెడ్డి, లక్ష్మిరెడ్డి ఇంటి బయట రాళ్లు, ఎద్దుల బండి రస్తాకు అడ్డుగా ఉంచారన్నారు. గత వారం క్రితం కోర్టు ఆదేశాల మేరకు అడ్డుగా ఉన్న రాళ్లు, ఎద్దుల బండిని ఎంపీడీఓ వీరరాజు, ఎస్ఐ రమణ తొలగించారు. కానీ వారు కోర్టు ఆదేశాలను ధిక్కరించి మళ్లీ రాళ్లు, ఎద్దుల బండి అలాగే ఉంచారన్నారు. అడ్డుగా ఉన్న వాటి వలన ప్రమాదాలు జరుగుతున్నవని, అధికారులకు అర్జీలు ఇచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా నాతో పాటు గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రస్తాపై అడ్డుగా ఉంచిన ఎద్దుల బండిని తొలగించి వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఎంపీడీఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



శింగనమల, జనవరి 2 (అనంత ప్రభ)
మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన వరికుటి శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని నాగులగుడం గ్రామానికి చెందిన దాసరి వెంకట రాముడు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు

అనంతరం వారు మాట్లాడుతూ గురుగుంట్ల గ్రామానికి చెందిన శ్రీనివాసులు గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు అలానే వారి ఆరోగ్యం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు రోగం వచ్చినప్పుడు ధైర్యంగా ఉండాలని ధైర్యమే రోగాన్ని నయం చేస్తుందని శ్రీనివాసులకు ధైర్యం నింపారు భవిష్యత్తులో ఏమైనా అవసరమైతే ఇంకా ఆర్థిక సహాయం చేయడానికి తాను ముందు ఉంటానని హామీని ఇచ్చారు గతంలో కూడా అనారోగ్యానికి గురైన వారికి ఎందరికో సహాయం చేసినట్లు అలానే ఇంకా ఎవరైనా తమ దృష్టికి వస్తే సహాయం చేయడానికి ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ లక్ష్మణ్ సాయి శివ తదితరులు పాల్గొన్నారు

## ఉరవకొండ పూర్తికాని వంతెన నిర్మాణాలు - నిత్యం ప్రమాదాలు



ఉరవకొండ, జనవరి 2 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండలం దుద్దేకుంట గ్రామం సమీపాన హంద్రీనీవా డిస్ట్రిబ్యూటర్ కాలువ నిర్మాణం కోసం రోడ్డును తవ్వి పది సంవత్సరాలుగా వస్తున్న నిర్మాణాలు చేపట్టలేదు రోడ్డుకు స్పీడ్ బ్రేకర్లు గాని ప్రమాద హెచ్చరికలు గాని వాహనాలకు సరైన రోడ్డు నిర్మాణం వేయకుండా అలానే వదిలేశారు నిత్యం ఈ రోడ్డులో ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పట్టుకొని వెళ్లినట్టు ఉంది ఇటు అధికారులు కానీ నాయకులు గానీ ఆర్ఎన్బి వారు గానీ చూసిన పాపాన పోలేదు నిత్యం పత్రికలలో ప్రచురణ మాత్రమే అవుతున్న నిర్మాణాల వైపు అధికారులు పట్టించుకోలేదని వాహన చోదకులు వాపోతున్నారు ఈ వంతెన వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి వర్షాలు వస్తే మరి ఎక్కువగా ప్రమాదాలు జరుగుతాయి అధికారులు ఇప్పటికైనా ప్రమాదాలు జరగకుండా రహదారి వందనం నిర్మించి ప్రమాదాలు జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



యాడికి, జనవరి 2 (అనంత ప్రభ)

సూఫీ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కర్నూలు శాంతిరామ్ కంటి ఆసుపత్రి వారిచే యాడికి మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపములోని అమీనా ఆప్టికల్స్ లో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కంటి వైద్య శిబిరానికి వివిధ కంటి సమస్యలు ఉన్న 75 మందికి కంటి వైద్య నిపుణులు చిరంజీవి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 16 మందికి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్ల కొరకు వెళ్లే వారికి ఉచిత బస్సు, భోజన వసతి సౌకర్యము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమీనా ఆప్టికల్స్ యజమాని సయ్యద్ సూఫీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



యాడికి, జనవరి 2 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీలో నివాసం ఉంటున్న పల్లా సోమప్ప కుమారుడు పల్లా నరసింహ (22) వెంగమ నాయుడు కాలనీలో నుండి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోగా, స్థానికులు గమనించి గాయాల పాలైన అతన్ని యాడికి ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా ప్రథమ చికిత్స చేయించుకొని 108 అంబులెన్స్ లో తాడపత్రి ఆసుపత్రికి వెళ్లగా అక్కడి వైద్యుల సూచనలు మేరకు మెరుగైన చికిత్స కోసం అనంతపురంకి తీసుకు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జనవరి 2 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో తాడపత్రి లో నివాసం ఉంటున్న కీర్తిశేషులు దిద్దుకుంట ఆనందయ్య సారమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు సీనయ్య, రాజేష్, పుల్లయ్య, పాస్టర్ ప్రకాష్ బాబు ఆశ్రమంలోని వృద్ధులందరికీ అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు మరియు బత్తుల ప్రసాద్ వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి బంధుమిత్రులు పాల్గొన్నారు




## బెలుగుప్పలో ఇంటర్ విద్యార్థులకు పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలి -ఏ ఐ యస్ యఫ్



ఉరవకొండ, జనవరి 2 (అనంత ప్రభ)

బెలుగుప్ప మండల కేంద్రంలో ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాయడానికి కేంద్రం ఏర్పాటు చేయాలని ఏ ఐ యస్ యఫ్ నాయకులు డిమాండ్ చేస్తూ ఆర్ ఐ ఓ వెంకట రమణ నాయక్ దృష్టికి తెచ్చారు.. ఈ మేరకు జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి విద్యార్థులు కళ్యాణ్ దుర్గానికి వెళ్లి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని బెలుగుప్ప మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.వారు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాయడానికి కళ్యాణదుర్గం పట్టణానికి ప్రతి సంవత్సరం వెళ్ళాల్సి వస్తోంది..బెలుగుప్ప నుండి కళ్యాణదుర్గం ప్రాంతానికి దాదాపు 20 కిలోమీటర్లు పైబడి ఉన్నది పబ్లిక్ పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి.విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బంది అవుతుంది అదేవిధంగా కేవలం ఒక్క బస్సు మాత్రమే ఉండడం వల్ల విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక మండల కేంద్రంలో వందమంది విద్యార్థులు పైబడి ఉంటే అదే మండల కేంద్రంలో పరీక్ష కేంద్రం నిర్వహించుకోవచ్చు.మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి మూడు సంవత్సరాల అవుతున్నది అప్పటినుండి పరీక్ష కేంద్రం లేక పరీక్షలు రాయడానికి వేరే ప్రాంతానికి వెళ్లి రాయడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున బెలుగుప్ప మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య గా కోరారు లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాజ్యోతి,వంశీ జిల్లా సహాయ కార్యదర్శి చందు రాష్ట్ర సమితి సభ్యులు లలిత, నాయకులు చిట్మా తదితరులు పాల్గొన్నారు

## పరిటాల సునీత స్ఫూర్తితో విద్యార్థినిలకు గైడ్లను పంపిణీ




ఆత్మకూరు, జనవరి 2 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల యందు చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు శాసనసభ్యులు శ్రీమతి పరిటాల సునీత స్ఫూర్తితో బాలాజీ చొరవతో తాటిబండ్ల ప్రభాకర్ ఆర్థిక సహకారంతో మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసుల గారి ఆధ్వర్యంలో ఎంతో అనుభవం ఉన్న ఆధ్యాపకుల కృషితో పరీక్షలలో విద్యార్థిని విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం కోసం ముద్రించిన పదవ తరగతి మోడల్ గైడ్లను ప్రభుత్వ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థికి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శశాంక్ చౌదరి క్లస్టర్ ఇంచార్జ్ లు భూమే వెంకటనారాయణ కృష్ణమోహన్ చౌదరి శ్రీనివాసరెడ్డి గుజ్జుల ఓబుళపతి వెంకటేష్ కార్తీక్ నందన్ మంద ఆక్కులన్న జిల్లా పరిషత్ హైస్కూల్ కస్తూరిబా గాంధీ స్కూల్ ఆధ్యాపకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ మండల స్థాయి పోటీలో గెలిపించిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక



కూడేరు, జనవరి 2 (అనంత ప్రభ)

కూడేరు మండల స్థాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ మండల స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో పలు గ్రామాల విద్యార్థుల నైపుణ్యతను పట్టి రకరకాలుగా సైన్స్ పెట్ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు,,విద్యార్థుల గ్రూప్ కేటగిరీ నందు 8వ తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, కూడేరు విద్యార్థులు లితిన్, అఖిల్ రాజులు ప్రదర్శించిన మల్టీపర్పస్ అగ్రికల్చర్ రోబో ఎంపిక కాబడినది. 2. విద్యార్థుల వ్యక్తిగత కేటగిరీలో 9వ తరగతి, జడ్పి ఉన్నత పాఠశాల కరుట్లపల్లి విద్యార్థి ఈశ్వరచంద్ర ప్రదర్శించిన రేనేవబుల్ ఎనర్జీ విత్ మైక్రో గ్రిడ్ ఎంపిక కాబడినది. 3. ఉపాధ్యాయ కేటగిరీలో కరుట్లపల్లి జెడ్పి పాఠశాల ఉపాధ్యాయులు రఫీ ప్రదర్శించిన లెర్న్ ఆప్టిక్స్ ఎంపిక కబడినది.ఎంపిక అయిన వారు నేడుఅనగా జనవరి 3 న ఉదయం 8 గంటలకు మోడల్ స్కూల్ రాప్తాడు నందు జరుగు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారనిమండల విద్యాశాఖ అధికారులు, మహమ్మద్ గౌస్ సాయి కృష్ణ, జడ్పీహెచ్ఎస్ స్కూల్ కూడేరు హెచ్ఎం శ్రీదేవి తెలియజేశారు.

## శింగనమల సీఐ కౌలుట్లయ్యని కలిసిన నూతన ఎస్.ఐ విజయ్ కుమార్



శింగనమల, జనవరి 2 (అనంత ప్రభ)

శింగనమల సర్కిల్ కార్యాలయంలో సీఐ కౌలుట్లయ్యని శింగనమల నూతన ఎస్.ఐ విజయ్ కుమార్ కలిసి తన జాయినింగ్ రిపోర్ట్ అందించడం జరిగింది.అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ విజయ్ కుమార్ గతంలో రైల్వే జి ఆర్ పి.లో పనిచేస్తూ శింగనమల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారని తెలియజేశారు.శింగనమల మండల ఎస్ ఐ గా బాగా పనిచేసి మండలంలో శాంతి,భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని తెలియజేశారు.

## శింగనమల ఎస్.ఐ విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



శింగనమల, జనవరి 2 (అనంత ప్రభ)

శింగనమల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్.ఐ గా గురువారం విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన రైల్వే జి ఆర్ పిలో పనిచేస్తూ సింగనమల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్ఐ కలిసిశుభాకాంక్షలు తెలియజేసిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పవన్ కుమార్ ఎమ్మెస్ పిఎస్ మండల అధ్యక్షుడు రామాంజనేయులు కార్యదర్శి హరికృష్ణ విజయభాస్కర్ రఘువర్ధన్ పాల్గొన్నవారు

## రాష్ట్ర ఆర్థిక మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వడ్డే రాజు



కూడేరు, జనవరి 2 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక చోళ సముద్రం గ్రామ సర్పంచ్ భర్త రాజు తెదేప నాయకులు బుధవారం రోజున పెద్ద కౌకుంట్ల గ్రామం తన స్వగృహంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర సందర్భంగా విద్యార్థి, విద్యార్థినీలు చదువుల భవిష్యత్తు కోసం పాఠ్య పుస్తకాలను నోట్ పుస్తకాల పంపిణీ కోసం రాష్ట్ర ఆర్థిక మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చోళ సముద్రం తెదేప నాయకులు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.







## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



క్యాబేజీతో చేసే వంటలు చాలా తక్కువ. కూర, వేపుడు, మంచురియా మాత్రమే చేస్తారనుకుంటాం కానీ వాటితో వడలు కూడా చేసుకోవచ్చు. పిల్లలకు, పెద్దలకు నచ్చే స్నాక్ రెసిపీ. ఒకసారి చేసుకుంటే మళ్లీ తినాలనిపిస్తుంది.వీటిని చేయడం పెద్ద కష్టమేం కాదు.

కావాల్సిన పదార్థాలు ,క్యాబేజీ తరుగు – ముప్పావు కప్పు
మినపప్పు – అర కప్పు, కొత్తిమీర తరుగు – పావు కప్పు
పచ్చిమిర్చి – ఒకటి, ఉప్పు –రుచికి సరిపడా
నీళ్లు – తగినన్ని, నూనె – డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
పచ్చి బఠానీ – పావు కప్పు, ఉల్లిపాయ – ఒకటి


తయారీ ఇలా

1. మినపప్పు నాలుగ్గంటలు నానబెట్టి రుబ్బుకోవాలి. నీరు ఎక్కువగా వేయకుండా చిక్కగా రుబ్బుకోవాలి.
2. క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. పచ్చి బఠానీలు ఉడకబెట్టాలి.
3. పచ్చిబఠానీలను మెత్తగా చేత్తో నలిపేయాలి.
4. మినపప్పు రుబ్బును గిన్నెలో వేసి అందులో పచ్చిబఠానీల పేస్టు, క్యాబేజీ తరుగు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు వేసి కలపాలి.
5. అందులో ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి.
6. కళాయిలో నూనె వేసి వేడెక్కనివ్వాలి.
7. రుబ్బును వడల్లా నూనెలో వేయించుకుంటే క్యాబేజీ వడలు రెడీ అయిపోతాయి.
8. నూనెను పీల్చే కాగితంపై వాటిని వేస్తే వడల్లో ఉన్న నూనెను పీల్చేస్తాయి.

క్యాబేజీ ఉపయోగాలు...

క్యాబేజీ వాసన చాలా మందికి నచ్చదు. కానీ అది పోషకాల పుట్ట. ఇందులో కాల్షియం, అయోడిన్, పొటాషియం, సల్ఫర్, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. విటమిన్ల విషయానికి వస్తే ఎ, బి, సి , ఇ, కెతో పాటూ ఫోలిక్ యాసిడ్లు లభిస్తాయి. ఈ కూర తినడం వల్ల బరువు పెరగరు. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటీ బ్యాక్టిరియల్, యాంటీ వైరల్ శక్తి అధికం. క్యాబేజీని తరచూ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. మహిళలు దీన్ని తినడం రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. అయితే అధికంగా తింటే మాత్రం సమస్యలు వస్తాయి. ఆడవారిలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వారానికి రెండు మూడు సార్లు కన్నా ఎక్కువ తినకూడదు. గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాన్ని, చర్మ సంబంధిత సమస్యల్ని, అల్సర్లను తగ్గించే లక్షణం ఉంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనితో చేసిన వంటలు తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. చైనీయులు క్యాబేజీ రసాన్ని ఔషధాల్లో వాడతారు. పచ్చి క్యాబేజీ రసాన్ని తాగినా ఎంతో మేలు జరుగుతుంది. క్యాబేజీని పచ్చిగా కూడా తినగం, ఫాస్ట్ ఫుడ్‌లలో పచ్చిగానే చల్లుతారు. రైస్‌కు ఇవి ఎంతో రుచిని ఇస్తాయి. ఇక టమోటా వేసి వండే క్యాబేజీ కూర,క్యాబేజీ వేపుడు చాలా రుచిగా ఉంటాయి. పిల్లలకు దీన్ని కనీసం వారానికి రెండు సార్లు పెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది.

## మటన్ మెత్తగా, త్వరగా ఉడకాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



అల్లం..

మటన్ ఉడికించేప్పుడు దానిలో అల్లం తురిమి/ అల్లం పేస్ట్ వేయండి. ఇలా చేస్తే.. మటన్ తర్వగా ఉడుకుతుంది. అల్లంలోని ప్రొటియోల్కెటి ఎంజైమ్స్ కారణంగా.. మటన్ మెత్తగా, త్వరగా ఉండుకుతుంది. మటన్ కూరలో సాధారణంగా అల్లంవెల్లుల్లి పేస్ట్ వేస్తూ ఉంటాం. కానీ ముందు అల్లం తురము వేసి మాంసం ఉడికిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి.

బొప్పాయి..

మటన్ ఉడికేప్పుడు.. బొప్పాయి ముక్కలు వేసినా త్వరగా, మెత్తగా ఉండుకుతుంది. కుక్కర్‌లో మటన్ ఉడికించేప్పుడు.. పచ్చి బొప్పాయి ముక్క వేసి మూత పెట్టండి. ఇలా చేస్తే మాంసం మెత్తగా ఉడకడమే కాదు, మృదువుగానూ ఉంటుంది. బొప్పాయిలోని పెపైన్ అనే ఎంజైమ్ మాంసంలోని బంధాలు విడిగొడుతుంది. బొప్పాయిలోని ఎంజైమ్స్ మటన్ తొందరగా ఉడకడానికి సహాయపడతాయి. బొప్పాయి ఎక్కువగా వేయవద్దు.. ఇలా చేస్తే కర్రీ టేస్ట్ మారిపోతుంది.

పెరగుతో మారినేట్ చేయండి..

మటన్ వండటానికి ఒక గంట ముందు.. మాంసాన్ని పెరుగులో మారినేట్ చేయండి. ఇలా మాంసాన్ని పెరుగులో గంటసేపు నానబెటితే త్వరగా ఉడుకుతుంది

# నా షేప్‌లతోనే షేక్ చేస్తా అంటున్న మృణాల్.. ఒకప్పుడు వణికిపోయేదట





ఒక్క నార్త్‌లోనే కాకుండా సౌతిండియన్ సినిమా దగ్గర కూడా మంచి ఫేమ్ ఉన్న హీరోయిన్స్ ఒకింత తక్కువే ఉంటారని చెప్పాలి. కెరీర్‌లో తొలుత హిందీ ఇండస్ట్రీలో పరిచయం అయ్యినప్పటికీ తెలుగులో వచ్చి సూపర్ సక్సెస్ అయ్యిన హిందీ బ్యూటీల లిస్ట్ తీస్తే ఈ మధ్యకాలంలో ఒక్క మృణాల్ ఠాకూర్ తప్ప మరో పేరు కనిపించదు. ఇలా మృణాల్ తెలుగులో అడుగు పెట్టిన మొదటి సినిమాతోనే స్టార్ అయ్యిపోయింది. తన మార్క్ ప్రెజెన్స్ అందంతో "సీతారామం"లో తెలుగు ప్రేక్షకులను అలరించింది. అయితే ఇందులో ఎంతో హెూమ్లీగా కనిపించినప్పటికీ మృణాల్ ఠాకూర్‌లో యువతని రెచ్చగొట్టే హాట్ షేడ్ కూడా ఉంది. ఆ సినిమా తర్వాత మృణాల్ ఇచ్చిన అందాల విందు కూడా అంతా ఇంతా కాదు. ఇలా మృణాల్ ఠాకూర్ తన సోషల్ మీడియాలో పెట్టె పలు హాట్ పిక్స్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తాయి.

అయితే తనపైనా బాడీ షేమింగ్ సహా పలు విమర్శలు లేకపోలేదు. మృణాల్ ఠాకూర్ స్కిన్, తన ఆకృతిపై చాలా కామెంట్స్ సోషల్ మీడియాలో గతంలో వచ్చాయి. కానీ నెమ్మదిగా దానినే మృణాల్ ప్లస్ గా మార్చేసుకుంది. మరి ఇటీవల ఆమె పాల్గొన్న పాడ్ కాస్ట్ నుంచి తన ఇంట్రెస్టింగ్ కామెంట్స్ ఇపుడు వైరల్ అవుతున్నాయి. తాను బ్యూటీ స్టాండర్డ్స్‌ని మారుస్తానని స్ట్రాంగ్‌గా చెబుతుంది.

అదెలా అంటే నా బాడీ కర్వ్ తోనే మారుస్తా అని చెబుతుంది. గతంలో నా బాడీ విషయంలో కొన్ని రకాల డ్రెస్‌లు వేసుకోవాలి అంటే చాలా భయపడేదాన్ని కానీ ఇపుడు దానినే ప్లస్‌గా చేసుకుంటున్నాను. ప్రతీ భారతీయ మహిళ ఇండియా రోడ్స్‌పై నడిచేటప్పుడు చాలా అందంగా మంచి ఆకృతితో కనిపిస్తారు. సో అలానే తాను కూడా తన షేప్స్ తోనే బ్యూటీ స్టాండర్డ్స్ ని మారుస్తానని బలంగా చెబుతుంది.

దీనితో తన అందాల విషయంలో చేసిన కామెంట్స్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడమే కాకుండా తన దమ్ము చూసి తన ఫ్యాన్స్ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా ఈ ఏడాదిలో రెండు తెలుగు సినిమాలు ది ఫ్యామిలీ స్టార్‌లో హీరోయిన్‌గా కనిపించగా నెక్ట్స్ రెబల్ స్టార్ ప్రభాస్ భారీ చిత్రం కల్కి 2898 ఏడీలో చిన్న క్యామియో పాత్ర కూడా చేసింది.

ఇవి కాకుండా లేటెస్ట్‌గా యంగ్ హీరో అడివి శేష్ సరసన "డెకాయిట్"లో ఓ సీరియస్ రోల్‌లో మృణాల్ చాలా కాలం తర్వాత కనిపించబోతుంది. ఇదిలా ఉండగా తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా హిందీలో కూడా పలు సినిమాలలో మృణాల్ నటిస్తోంది. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ సరసన ఓ సినిమా చేస్తుంది అన్నట్టుగా ఫిలింనగర్ టాక్ వచ్చింది కానీ అవి నిజం కాదని తేలిపోయాయి.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.

తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం "ఘిల్లి" అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పింది. మహేష్ బాబు సినిమా "ఒక్కడు" కి రీమేక్ గా "ఘిల్లి"ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకిపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.


బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com

# నా షేప్‌లతోనే షేక్ చేస్తా అంటున్న మృణాల్.. ఒకప్పుడు వణికిపోయేదట





ఒక్క నార్త్‌లోనే కాకుండా సౌతిండియన్ సినిమా దగ్గర కూడా మంచి ఫేమ్ ఉన్న హీరోయిన్స్ ఒకింత తక్కువే ఉంటారని చెప్పాలి. కెరీర్‌లో తొలుత హిందీ ఇండస్ట్రీలో పరిచయం అయ్యినప్పటికీ తెలుగులో వచ్చి సూపర్ సక్సెస్ అయ్యిన హిందీ బ్యూటీల లిస్ట్ తీస్తే ఈ మధ్యకాలంలో ఒక్క మృణాల్ ఠాకూర్ తప్ప మరో పేరు కనిపించదు. ఇలా మృణాల్ తెలుగులో అడుగు పెట్టిన మొదటి సినిమాతోనే స్టార్ అయ్యిపోయింది. తన మార్క్ ప్రెజెన్స్ అందంతో "సీతారామం"లో తెలుగు ప్రేక్షకులను అలరించింది. అయితే ఇందులో ఎంతో హెూమ్లీగా కనిపించినప్పటికీ మృణాల్ ఠాకూర్‌లో యువతని రెచ్చగొట్టే హాట్ షేడ్ కూడా ఉంది. ఆ సినిమా తర్వాత మృణాల్ ఇచ్చిన అందాల విందు కూడా అంతా ఇంతా కాదు. ఇలా మృణాల్ ఠాకూర్ తన సోషల్ మీడియాలో పెట్టె పలు హాట్ పిక్స్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తాయి.

అయితే తనపైనా బాడీ షేమింగ్ సహా పలు విమర్శలు లేకపోలేదు. మృణాల్ ఠాకూర్ స్కిన్, తన ఆకృతిపై చాలా కామెంట్స్ సోషల్ మీడియాలో గతంలో వచ్చాయి. కానీ నెమ్మదిగా దానినే మృణాల్ ప్లస్ గా మార్చేసుకుంది. మరి ఇటీవల ఆమె పాల్గొన్న పాడ్ కాస్ట్ నుంచి తన ఇంట్రెస్టింగ్ కామెంట్స్ ఇపుడు వైరల్ అవుతున్నాయి. తాను బ్యూటీ స్టాండర్డ్స్‌ని మారుస్తానని స్ట్రాంగ్‌గా చెబుతుంది. అదెలా అంటే నా బాడీ కర్వ్స్ తోనే మారుస్తా అని చెబుతుంది. గతంలో నా బాడీ విషయంలో కొన్ని రకాల డ్రెస్‌లు వేసుకోవాలి అంటే చాలా భయపడేదాన్ని కానీ ఇపుడు దానినే ప్లస్‌గా చేసుకుంటున్నాను. ప్రతీ భారతీయ మహిళ ఇండియా రోడ్స్‌పై నడిచేటప్పుడు చాలా అందంగా మంచి ఆకృతితో కనిపిస్తారు. సో అలానే తాను కూడా తన షేప్స్ తోనే బ్యూటీ స్టాండర్డ్స్ ని మారుస్తానని బలంగా చెబుతుంది.

దీనితో తన అందాల విషయంలో చేసిన కామెంట్స్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడమే కాకుండా తన దమ్ము చూసి తన ఫ్యాన్స్ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా ఈ ఏడాదిలో రెండు తెలుగు సినిమాలు ది ఫ్యామిలీ స్టార్‌లో హీరోయిన్‌గా కనిపించగా నెక్స్ట్ రెబల్ స్టార్ ప్రభాస్ భారీ చిత్రం కల్కి 2898 ఏడీలో చిన్న క్యామియో పాత్ర కూడా చేసింది.

ఇవి కాకుండా లేటెస్ట్‌గా యంగ్ హీరో అడివి శేష్ సరసన "డెకాయిట్"లో ఓ సీరియస్ రోల్‌లో మృణాల్ చాలా కాలం తర్వాత కనిపించబోతుంది. ఇదిలా ఉండగా తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా హిందీలో కూడా పలు సినిమాలలో మృణాల్ నటిస్తోంది. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ సరసన ఓ సినిమా చేస్తుంది అన్నట్టుగా ఫిలింనగర్ టాక్ వచ్చింది కానీ అవి నిజం కాదని తేలిపోయాయి.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్‌పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపా-రు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.

తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం "ఘిల్లి" అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పించింది. మహేష్ బాబు సినిమా "ఒక్కడు" కి రీమేక్ గా "ఘిల్లి"ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకీపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడునుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్ఫ్యూజన్ రేకెత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com